## రిపోర్టర్లు కావలెను

ప్రకాశం జిల్లాలో 'జాతీయ వార్త' తెలుగు దినపత్రికలో పనిచేసేందుకు ఆసక్తి ఉన్న రిపోర్టర్లు సంప్రదించగలరు

9908862557



# జాతీయ వార్త

తెలుగు దిన పత్రిక

epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com

ప్రకాశం



జిల్లా వార్తలు

బుధవారం | 27-5-2026 | ప్రకాశం | సంపుటి: 3 సంచిక: 682 పేజీలు: 2 వెల : రూ.2


# మహానాడుకు సర్వం సిద్ధం

- భారీ స్క్రీన్లు ఏర్పా ఏర్పాటు
- ఎండవేడిమి నుంచి తట్టుకునేలా కూలర్లు, నీటి సదుపాయం
- వేదిక వద్ద మెడికల్ శిబిరం
- ఏర్పాట్లు పరిశీలించిన ఎమ్మెల్యే ఇంటూరి
- వేదిక, తదితర అంశాలపై టీడీపీ నేతలతో చర్చ



**ఉలవపాడు, మే 26 (జాతీయ వార్త):** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు జయంతి సందర్భంగా ఈనెల 27, 28 తేదీల్లో మహానాడు నిర్వహించబోతున్నారు. వేడుకలకు తరలివచ్చే నాయకులు, కార్యకర్తల కోసం నియోజకవర్గంలోని 12 క్లస్టర్ల పరిధిలో ప్రత్యేకంగా వేదికలు ఏర్పాటు చేస్తున్నారు. ఆయా ప్రదేశాలను కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు మంగళవారం పరిశీలించారు. పార్టీ పెద్దల సందేశాలు, తీర్మానాలు, ఇతర కార్యక్రమాలను వీక్షించేందుకు వీలుగా అన్నిచోట్లా బిగ్ స్క్రీన్లు ఏర్పాటు చేయాలని నేతలకు సూచించారు. అలాగే కార్యకర్తల సంరక్షణలో భాగంగా ఎండ వేడిమిని తట్టుకునేలా వేదిక చుట్టూ కూలర్లు ఏర్పాటు చేయాలని, తాగునీరు అందుబాటులో ఉంచాలని తెలిపారు. ప్రతిచోటా మెడికల్ టీంను కూడా అందుబాటులో



ఉంచుకోవాలన్నారు. అలాగే భోజనాలు, ఇతర ఏర్పాట్లు గురించి పార్టీ ముఖ్యులతో నాగేశ్వరరావు చర్చించారు. అన్ని గ్రామాల నుంచి యువకులు, మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చేలా చూడాలన్నారు. కందుకూరు పట్టణం, కందుకూరు మండలంలోని పలుకూరు, మోపాడు, గుడ్లూరు, ఉలవపాడు మండలాల్లో ఎమ్మెల్యే పర్యటించారు. ఆయన వెంట నియోజకవర్గ పరిశీలకురాలు మట్టం శ్రావణి రెడ్డి, పట్టణ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, కందుకూరు మండల అధ్యక్షులు బుస్సారెడ్డి కృష్ణారెడ్డి, గుడ్లూరు మండల అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, ఉలవపాడు మండల అధ్యక్షులు రాచగర్ల సుబ్బారావు, క్లస్టర్ ఇన్చార్జిలు చిలకపాటి మధు, వడ్డెళ్ళ రవిచంద్ర, పోలుబోయిన శ్రీను, వాసు, కృష్ణమోహన్, ఉమ్మనేని సుబ్బారావు, చిత్తూరు మల్లికార్జున, గొంది నరసింగరావు, బొద్దులూరి కొండలరావు, యూనిట్ ఇన్చార్జిలు, గ్రామ పార్టీ అధ్యక్షులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## అంద్ర శ్రీనివాసులు కుటుంబ సభ్యులకు పరామర్శ

**లింగసముద్రం, మే26 (జాతీయ వార్త):** మండలంలోని తిమ్మారెడ్డి పాలెం గ్రామపంచాయతీ పరిధిలోని ఎస్సీ కాలనీ తెలుగుదేశం పార్టీ యువ నాయకులు అంద్ర శ్రీనివాసులు ఇటీవల గుండెపోటుతో మరణించిన విషయం తెలుసుకున్న కందుకూరు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ దివి శివరాం మంగళవారం తిమ్మారెడ్డి పాలెం లోని శ్రీనివాసులు ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులు అంద్ర ప్రశాంతి, శరణ్, జెస్సిక లను పరామర్శించి ఓదార్చారు. ఈ సందర్భంగా శివరాం మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఒక మంచి నాయకుడిని కోల్పోయిందని శ్రీనివాసులు లేని లోటు పూడ్చ లేమన్నారు. కుటుంబ సభ్యులు అధైర్య పడకుండా ధైర్యంగా ఉండాలని మీ కుటుంబానికి తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని, వ్యక్తిగతంగా పిల్లల ఉన్నత చదువుల కోసం నావంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని కుటుంబ సభ్యులకు శివరాం భరోసా ఇచ్చారు. శివరాం వెంట లింగ సముద్రం మండలం తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షులు వేముల గోపాల్ రావు, విశ్వనాథపురం మాజీ సర్పంచ్ బొలినేని నాగేశ్వరరావు, ప్రకాశం జిల్లా తెలుగుదేశం పార్టీ మాజీ అధికార ప్రతినిధి గోచిపాతల మోషే, కాకర్ల మల్లికార్జునరావు, దివి శ్రీధర్ బాబు, తిమ్మారెడ్డి పాలెం గ్రామ పార్టీ అధ్యక్షులు కేశంరెడ్డి మాల్యాద్రి, యూనిట్ ఇంచార్జ్ నీలం బ్రహ్మారెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్ వరికూటి ప్రసాద్, పోలిమేర పెద్దిరెడ్డి, రామాన మాల్యాద్రి, రామాన రమణారెడ్డి, షేక్ పరేషా, సకిలి మాల్యాద్రి, గజ్జి వెంకటేశ్వర్లు, అంద్ర రవి, అంద్ర బ్రహ్మయ్య, అంద్ర సుధాకర్, డొక్కా సైమన్, జడ అబ్రహం, తదితరులు ఉన్నారు.

## విద్యుత్ షాక్‌తో మహిళ మృతి


**గుడ్లూరు, మే 26 (జాతీయ వార్త):** విద్యుత్ షాక్ తగిలి మహిళ మృతి చెందిన సంఘటన మండల కేంద్రమైన గుడ్లూరులోని రెడ్డిపాలెంలో మంగళవారం జరిగింది. రామాల గోపాల్ రెడ్డి అతని భార్య సులోచనలు రెడ్డిపాలెం లో నివాసం ఉంటున్నారు. మంగళవారం ఉదయం 11 గంటల సమయంలో సులోచన పొలానికి వెళ్లి ఇంటికి వచ్చింది. నీళ్లు పట్టుకోవడానికి మోటార్ స్విచ్ వేసి సంపు దగ్గరికి వెళ్లి అక్కడ ఉన్న వైరును పక్కకు వేయటానికి పట్టుకోగా విద్యుత్ షాక్ తగిలింది. ఆ సమయంలో అక్కడ ఎవరూ లేకపోవడంతో సులోచన (55) అక్కడికక్కడే మృతి చెందింది. మధ్యాహ్నం సమయంలో భర్త గోపాల్ రెడ్డి పొలం నుంచి ఇంటికి వచ్చాడు. సంపు వద్ద భార్య మృతి చెంది ఉండడంతో వెంటనే మెయిన్ ఆఫ్ చేశాడు. విద్యుత్ వైరు సులోచన పైన పడటంతోనే మృతి చెంది ఉంటుందని బంధువులు తెలిపారు. మృతురాలకు భర్త, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

## పిడుగుపాటుకు వ్యక్తి మృతి

**కందుకూరు, మే 26 (జాతీయ వార్త):** కందుకూరు మండలం విక్కిరాలపేట గ్రామానికి చెందిన మాలకొండయ్య అనే వ్యక్తి పిడుగు పాటుకు గురై మృతి చెందారు. మంగళవారం సాయంత్రం ఉరుములు, భారీ గాలులతో కూడిన అకాల వర్షం కారణంగా పిడుగు పడడంతో ఘటన జరిగింది. మాలకొండయ్య తోపాటు పలువురు పొలం పనులలో ఉండగా పిడుగుపాటు సంభవించింది.

## పూరిల్లు దగ్ధం

**గుడ్లూరు, మే 26 (జాతీయ వార్త):** ప్రమాదవశాత్తు నిప్పు రవ్వలు పడి పూరిల్లు దగ్ధమైన సంఘటన మండలంలోని ఏలూరుపాడు గ్రామంలో ఎస్టీ కాలనీలో సోమవారం రాత్రి జరిగింది. చలంచర్ల వెంకటేశ్వర్లు తన కుటుంబ సభ్యులతో కలిసి కాలనీలోని పూరి గుడిసెలో నివాసముంటున్నాడు. సోమవారం రాత్రి బయట పొయ్యి వెలిగించగానే ప్రమాదవశాత్తు నిప్పు రవ్వలు ఎగిరిపడి గుడిసెకు అంటుకోవడంతో అది పూర్తిగా తగలబడిపోయింది. లోపల గ్యాస్ సిలిండర్ ఉండడంతో మంటలు ఎగిసి పడ్డాయి. వెంకటేశ్వర్లు కుటుంబ సభ్యులు బయట ఉండడంతో పెను ప్రమాదం తప్పింది. లోపల వస్తువులన్నీ అగ్నికి ఆహుతి కావడంతో వెంకటేశ్వర్లు కుటుంబ సభ్యులు కట్టుబట్టలతో మిగిలారు. సమాచారం అందుకున్న తాహసిల్దార్ బాలకిషోర్ మంగళవారం ఉదయం సంఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు. బాధితుడి వెంకటేశ్వర్లుకు రూ. 5వేలు సొంత నగదును తాహసిల్దార్ బాలకిషోర్ అందజేశారు. అలాగే గ్యాస్ ఏజెన్సీ వారితో మాట్లాడి గ్యాస్ సిలిండర్, స్టవ్ ఇప్పించారు.



## ఉపాధి హామీ పనుల తనిఖీ



**గుడ్లూరు, మే 26 (జాతీయ వార్త):** మండలంలోని నాయుడుపాలెం గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను జిల్లా డ్వామా పీడీ జోసఫ్ కుమార్ మంగళవారం తనిఖీ చేశారు. పని ప్రదేశంలో ఉపాధి కూలీల వివరాలను, వారి మస్టరులను పిడి పరిశీలించారు. పని ప్రదేశాలలో సౌకర్యాలు గురించి కూలీలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయం కు వచ్చి ఎన్ఆర్ఈజీఎస్ రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా పీడీ జోసఫ్ కుమార్ మాట్లాడుతూ ఎండలు ఎక్కువగా కాస్తున్నందున పనులు జరుగుతున్న ప్రదేశాలలో తప్పనిసరిగా టెంట్లు వేయాలని, మంచి నీటి వసతులు, ఇతర సౌకర్యాలు కల్పించాలాన్నారు. 20 మంది కూలీలకు ఒక మెట్ ను నియమించాలన్నారు. బోగస్ మస్టర్లు వేసిన, అవకతవకలకు పాల్పడిన ఫీల్డ్ అసిస్టెంట్లు టెక్నికల్ అసిస్టెంట్ లపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. పిడి వెంట ఏపీవో వెంకటేశ్వర్లు ఉన్నారు.

## క్రీడలతో శారీరక మానసిక ఉల్లాసం



**గుడ్లూరు, మే 26 (జాతీయ వార్త):** బాల బాలికలు విద్యార్థి దశ నుంచే ప్రతిరోజు వ్యాయామం చేయడం వలన శారీరక, మానసిక ఉల్లాసం కలుగుతుందని ఐసిడిఎస్ తెట్టు సెక్టార్ సూపర్ వైజర్ కామేశ్వరి అన్నారు. మండలంలోని అడవి రాజుపాలెం గ్రామం లో ఉలవపాడు ప్రాజెక్టు సిడిపిఓ మాధవి లత ఆదేశాల మేరకు కిషోర వికాసం - వేసవి సెలవులు ఈ కార్యక్రమంలో భాగంగా క్రీడలు, శారీరక వ్యాయామంపై మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సూపర్ వైజర్ కామేశ్వరి హాజరైన బాలబాలికలకు శారీరక వ్యాయామం శారీరక శ్రమ యొక్క ప్రాముఖ్యత క్రీడలు, రోజువారి శారీరక శ్రమ గురించి తెలియచేశారు. వ్యాయామం శరీరానికి మాత్రమే కాదు మనసు కూడా అవసరము అన్నారు. క్రీడలు ఆత్మవిశ్వాసం, న్యాయకత్వం మరియు స్నేహాలను పెంపొందించడంలో సహాయపడతాయన్నారు. అబ్బాయి లేదా అమ్మాయి అనే తేడా లేకుండా ప్రతి బిడ్డకు ఆడుకునే హక్కు ఉందని రోజుకు కనీసం 30 నిమిషాలు శారీరక శ్రమ మనిషి జీవితానికి అవసరము అని తెలియచేశారు.

## మహానాడును విజయవంతం చేయాలి



**లింగసముద్రం, మే 26 (జాతీయ వార్త):** మహానాడు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పూరిమిట్ల గురు నాథం పిలుపునిచ్చారు. మండల కేంద్రమైన లింగసముద్రంలోని వేముల అంజయ్య కళ్యాణ మండపంలో రెండు రోజులపాటు జరిగే మహానాడు కార్యక్రమానికి భారీ ఏర్పాట్లు చేయడం జరిగిందని, తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులకు ఇది పండుగ లాంటిదని ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని గ్రామాల నుండి నాయకులు,కార్యకర్తలు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## ఉలవపాడు గ్రంథాలయంలో వ్యాసరచన పోటీలు

**ఉలవపాడు, మే26 (జాతీయ వార్త):** ఉలవ పాడు శాఖా గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన తరగతుల్లో భాగంగా మంగళవారం విద్యార్థులతో ముందుగా నీతి కథలు జాతీయ నాయకుల జీవిత చరిత్రలు మొదలగు పుస్తకాలు చదివించి అనంతరం స్వాతంత్ర సమరయోధుల గురించి వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన విద్యార్థులకు కొత్తసత్రం ఫిజికల్ డైరెక్టర్ మురళి స్నాక్స్ శీతల పానీయాలు అందజేశారు. కార్యక్రమంలో లైబ్రేరియన్ కోటేశ్వరరావు, పాఠకులు పాల్గొన్నారు.



జాతీయ
# వార్త
తెలుగు దిన పత్రిక
ప్రకాశం





# గాలి వాన.. బీభత్సం

✳ పడిపోయిన చెట్లు ✳ నేలకూలిన స్తంభాలు ✳ పలుచోట్ల కూలిన ఇళ్లు ✳ తడిసిన మిర్చి పంట ✳ నిలిచిపోయిన విద్యుత్ సరఫరా ✳ పిడుగుపాటుకు ఒకరు మృతి

కందుకూరు, మే 26 (జాతీయ వార్త): కందుకూరు, కొండేపి నియోజకవర్గాల్లోనే పలు గ్రామాల్లో మంగళవారం సాయంత్రం ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం పడింది. సాయంత్రం నాలుగు గంటల నుండి ఒక్కసారిగా వాతావరణంలో మార్పులు వచ్చి ఉరుములు ఈదురుగాలులు ప్రారంభమైంది. ఈదురుగాలులు ఎక్కువ అవ్వడం వల్ల, కందుకూరు పట్టణం, కొండేపిచ లింగసముద్రం, వలేటివారి పాలెం గ్రామాలలో చెట్లువి రిగిపడ్డాయి. ఈదురుగాలులకు రేకులు ఎగిరిపడ్డాయి. విద్యుత్ స్తంభాలు విరిగిపోవడంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. లింగసముద్రం వలేటివారి పాలెం మండల కేంద్రాల్లో ఏర్పాటు చేసిన మహానాడు కార్యక్రమానికి ఏర్పాటు చేసిన టెంట్లు, ఫ్లెక్సీలు, పూర్తిగా ఈదురు గాలులకు పడిపోయాయి. చెట్లు విరిగిపడ డంతో పలురేకుల ఇళ్లు దెబ్బతిన్నాయి. ఈదురుగాలుల వల్ల తీవ్రమైన నష్టం వాటిల్లింది. పలుచోట్ల రైతులు మిర్చి పంటను ఆరబోసి ఉండడంతో ఒకసారిగా వచ్చిన వర్షానికి మిర్చి పంట తడిసింది. ఆ ప్రాంతంలో రోడ్లపై పడిన చెట్లను రెవిన్యూ, పోలీస్ యంత్రాంగం తొలగింపు చర్యలు చేపట్టారు.













Printed and published and Owner by Chowdari Pramod Kumar , printed at Chowdari Printers, Near RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam-532001, AP.
Published at Near RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam-532001. Editor: Chowdari Pramod Kumar, E-mail:jatheeyavaartha@gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:2023/87546